క్లుప్తంగా

ఆర్థిక సహాయం



జక్రాన్‌పల్లి: మండల కేంద్రానికి చెందిన హోటల్ శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మృతుని కుటుంబం ఎనిమిదేళ్ల క్రితం నిర్మల్ జిల్లాలోని లక్ష్మణచందా మండలం లక్ష్మాపూర్ గ్రామం నుంచి జక్రాన్‌పల్లికి వచ్చి హోటల్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల ఆకస్మాత్తుగా శ్రీనివాస్ గుండెపోటుతో మరణించారు. మృతుడి భార్య విజయలక్ష్మి లక్ష్మణచందా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ వరకు చదువుకుంది.అదే పాఠశాలలో చదువుకున్న జక్రాన్‌పల్లి మాజీ ఎంపీపీ దీకొండ హరిత, తన చిన్ననాటి మిత్రుల సహకారంతో విజయలక్ష్మికి రూ.32వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జక్రాన్‌పల్లి సర్పంచ్ జక్కం చంద్రకళా బాల్‌కిషన్, ఎంపీటీసీ సభ్యులు తలారి మరియా సతీష్, ఆర్‌ఎస్‌ఎస్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నట్ట బోజన్న, అర్గుల్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అరెస్టు సరైందికాదు

ఖలీల్‌వాడి: ఉపాధ్యాయులను అరెస్ట్ చేయడం సరైనదికాదని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామియాదవ్ అన్నారు. 317 జీవో ద్వారా ఇతర జిల్లాలకు స్థానికేతరులుగా బదిలీ కాబడిన టీచర్లకు రాబోయే బదిలీలలో ప్రాధాన్యం ఇచ్చి సొంత జిల్లాలకు వెళ్లేలా అవకాశం కల్పించాలన్నారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టాలని ప్రయత్నించిన ఉపాధ్యాయులను ముందస్తుగానే అరెస్టు చేసి హైదరాబాదులోని వివిధ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడాన్ని బీజేపీ ఓబీసీ మోర్చా పక్షాన తీవ్రంగా ఖండించారు. నిరసన దీక్ష సందర్భంగా పాఠశాల విద్యా కమీషనర్ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

జాతర పోస్టర్ల ఆవిష్కరణ



సిరికొండ: తూంపల్లి ప్రాంతంలో కొలువైన కొత్త తిరుపతి వేంకటేశ్వర స్వామి జాతర పోస్టర్లను ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సోమవారం ఆవిష్కరించారు. తూంపల్లి గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యేను సోమవారం కలిశారు. ఈ నెల 31 నుంచి వచ్చే నెల రెండు వరకు జరిగే జాతరకు హాజరు కావాల్సిందిగా వారు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. కార్యక్రమంలో తూంపల్లి సొసైటీ చైర్మన్ రాములు నాయక్, ఎంపీటీసీ లింగం తదితరులున్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

డిచ్‌పల్లి: జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో ఫిబ్రవరి 5న జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి జేపీ గంగాధర్ పిలుపునిచ్చారు. సోమవారం మిట్టాపల్లి గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి రాష్ట్ర మహాసభల కరప్రతాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు భారతి, సురేష్, నవీన్, సాయిలు పాల్గొన్నారు.

పార్కింగ్ షెడ్ ప్రారంభం



నిజామాబాద్‌అర్బన్: గిరిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పార్కింగ్ షెడ్‌ను సోమవారం మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. కళాశాలలో 1975, 78, 81 బ్యాచ్‌కు చెందిన విద్యా ర్థులు ప్రస్తుత విద్యార్థుల కోసం రూ.5.5 లక్షలతో పార్కింగ్ షెడ్‌ను నిర్మించారు. దీనిని కళాశాల పూర్వ విద్యార్థి, మాజీ మంత్రి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి నిర్వహించే కార్యక్రమాలలో తమ వంతు బాధ్యతగా ముందుంటానన్నారు. ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

నవీపేట: నాళేశ్వర్ గ్రామ శివారులోని రాజరాజేశ్వరాలయ ప్రాంగణంలో రూ.30 లక్షల వ్యయంతో వీడీసీ ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన షెడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ ద్యాగ సరిన్ సోమవారం భూమి పూజ చేశారు. దాతలను ఈ సందర్భంగా సన్మానించారు. బినోల సొసైటీ మాజీ చైర్మన్ కిషోర్‌రావ్, మాజీ సర్పంచులు సాయిరెడ్డి, నర్సింగ్‌రావ్, వీడీసీ ప్రతినిధులు చిన్న భీమ్‌రెడ్డి, గంగాధర్, సంజీవ్, పోశెట్టి పాల్గొన్నారు.

నేతాజీని ఆదర్శంగా తీసుకోవాలి



నగరంలో.. శబ్దతరంగిణి సంస్థ సభ్యులు



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



తెయూలో నేతాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి రిజిస్ట్రార్ విద్యావర్ధిని, ఏబీవీపీ నేతలు

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు. సోమవారం నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలో స్వాతంత్య్ర సమరయోధుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



సుభాష్ నగర్‌లో..హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ చామకూర ప్రభాకర్ రెడ్డి



సిరికొండలో .. యువకులు



ధర్పల్లి: లిటిల్ హార్ట్స్ పాఠశాలలో ..

సమగ్ర కార్మిక చట్టం అమలు చేయాలి



డిచ్‌పల్లి తహసీల్దార్ శ్రీనివాస్ రావుకు వినతిపత్రం



సిరికొండ తహసీల్దార్ గఫూర్‌కు ..

డిచ్‌పల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు సాయాగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం నిజామాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో సోమవారం డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయాగౌడ్ మాట్లాడుతూ.. కోనేరు రంగారావు రిపోర్టు ప్రకారం తెలంగాణలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు, అనర్హులవద్ద ఉన్న మిగులు భూములను వ్యవసాయ కార్మికులకు పంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. స్వామినాథన్ సిఫార్సు ప్రకారం రైతు పండించిన పంటకు 50 శాతం గిట్టుబాటు ధర కల్పించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యవసాయ కార్మికుడికి రూ.10 వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు.

సిరికొండలో..

సిరికొండ: వ్యవసాయ కార్మికులకు సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని అమలు చేయాలని ఏఐపీకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో నేతలు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ గఫూర్ మియాకి వినతి పత్రాన్ని అందజేశారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ప్రమాణస్వీకారం చేస్తున్న విశ్వకర్మ సంఘం నేతలు



నిధుల కాపీ అందజేస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్

నిజామాబాద్‌నాగారం: విశ్వ బ్రాహ్మణ– విశ్వ కర్మ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం నగరంలో జరిగింది. ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, విశిష్ట అతిథిగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుల సంఘాలని గౌరవించటానికి విశ్వ కర్మ సంఘానికి నా ఎమ్మెల్యే కోటా సీడీపీ నిధులు రూ.80 లక్షల మంజూరు చేస్తానన్నారు. మరి కొన్ని సంఘాలకు నిధులు అడిగారని, తప్పకుండా మంజూరు చేస్తానని తెలిపారు. పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి, సీఎం కేసీఆర్‌ను కలిసి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. అనంతరం నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, విశ్వ కర్మ సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

గాండ్ల సంఘం భవన నిర్మాణానికి నిధులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని సిర్నాపల్లి గడీ వద్ద గాండ్ల పట్టణ సంఘం అదనపు భవన నిర్మాణానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా సోమవారం భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే కోటా సీడీపీ నిధులతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రొసీడింగ్ కాపీని సంఘం నేతలకు అందజేశారు.

నిరూప్ పిల్లల ఆస్పత్రి ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే గణేష్ బిగాల, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని ఖలీల్‌వాడిలో సోమవారం నిరూప్ పిల్లల ఆస్పత్రిని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు. జిల్లా కేంద్రంలో మరొక పిల్లల ఆస్పత్రి ఏర్పాటు చేయటం సంతోషకరమని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. ఆసుపత్రిలో వార్డులను అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల, మాజీ మంత్రి, టీపీసీసీ కోశాధికారి సుదర్శన్‌రెడ్డి, నగర మేయర్ దండు నీతూ కిరణ్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యుడు ఎల్. నిరూప్‌రెడ్డి, వెంకటరమణా రెడ్డి, రమేష్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేశ్ రెడ్డి పాల్గొన్నారు.

ఉత్సవాలకు వేంకటేశ్వరాలయం ముస్తాబు

- ఎమ్మెల్యేకు ఆహ్వానం



బాజిరెడ్డిని ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

జక్రాన్‌పల్లి: పడకల్‌లోని బంగారు లక్ష్మీ వేంకటేశ్వర ఆలయం ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలకు ముస్తాబైంది. గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆలయానికి రంగులు వేసి అందంగా అలంకరించారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ గంగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు రవిగౌడ్‌లు ఆహ్వానించారు. 3 రోజుల పాటు జరిగే ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయం వద్ద ప్రతి రోజు అన్నదానం ఉంటుందని వీడీసీ సభ్యులు తెలిపారు.

మల్లారం వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు..

ఇందల్వాయి: మూడు రోజులపాటు కొనసాగిన మల్లాపూర్ వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు సోమవారంతో ముగిసాయి. ముగింపు ఉత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణం, భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ధర్మకర్త వరదరాజ తాతాచార్యా శత జయంతి సందర్భంగా ఆయన కుమారుల ఆధ్వర్యంలో శేషవాహనంపై పెరుమాల్, సుదర్శన చక్రాలను ఊరేగించారు. సర్పంచ్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ రఘునాథన్ పాల్గొన్నారు.

సికింద్రాపూర్‌లో భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపన

జక్రాన్‌పల్లి: సికింద్రాపూర్‌లో సోమవారం భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు నాగరాజు ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ కుంచాల విమలరాజు, మాజీ ఎంపీపీ రాజన్న, సర్పంచ్ గంగామణి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

మూక దాడులను అరికట్టాలి



ఖలీల్‌వాడి: నాస్తికులపై మతోన్మాదుల మూక దాడులను అరికట్టాలని, బాధితులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని స్వేచ్ఛ జేఏసీ పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల, సంఘాల నాయకులు మాట్లాడుతూ... తెలంగాణలో మూక దాడులు జరగకుండా చూడాలన్నారు. నాస్తికులపై దాడులకు పాల్పడిన దుండగులను చట్ట ప్రకారం శిక్షించాలన్నారు. కార్యక్రమంలో జేవీవీ జాతీయ ఉపాధ్యక్షులు నర్రా రామారావు, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఐ నాయకులు కంజర భూమన్న, సీపీఎం నేత పెద్ది వెంకటరాములు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం



నిజామాబాద్‌నాగారం: లయన్స్‌క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో సోమవారం గాజులపేటలోని ఎయిర్‌ఫోర్సు పాఠశాలలో బాపూజీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ ఆస్పత్రి డాక్టర్ బలరాం విద్యార్థులకు ఉచిత పరీక్షలు నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందించారు. టూత్ పేస్ట్, బ్రష్, మందులను పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ఖలీల్‌వాడి: సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ నారాయణ రెడ్డి, సీపీ కేఆర్ నాగరాజు వేర్వేరుగా సోమవారం ఆవిష్కరించారు. సమాజంలో హక్కుల ఉల్లంఘన జరగకుండా, రాజ్యాంగం కల్పించిన హక్కులను అందరికి అందేలా చేస్తామని కలెక్టర్ అన్నారు. సీపీ మాట్లాడుతూ.. చట్టాలు, రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు.

బ్యాంక్ కాలనీ అభివృద్ధి కమిటీ ..

నిజామాబాద్‌అర్బన్: నగరంలో బ్యాంకు కాలనీ అభివృద్ధి కమిటీ క్యాలెండర్‌ను సోమవారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆవిష్కరించారు. అనంతరం కాలనీ అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యదర్శి దేవి సింగ్, కోశాధికారి రమేష్ పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ల వితరణ



జక్రాన్‌పల్లి: పడకల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు రెండు కంప్యూటర్లను వితరణగా అందజేశారు. పడకల్ గ్రామానికి చెందిన సోం ఆదిత్యా రెడ్డి కెనడాలో స్థిరపడ్డారు. ఆదిత్యరెడ్డి సహకారంతో ఆయన తండ్రి నర్సారెడ్డి రెండు కంప్యూటర్లను పాఠశాలకు వితరణగా అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందజేస్తామని నర్సారెడ్డి తెలిపారు. పాఠశాలకు అవసరమైన ప్రింటర్‌ను త్వరలోనే అందజేస్తానని సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు సోం గంగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

29న ఐఎంఏ ఆధ్వర్యంలో పరుగు



సీపీని కలిసిన ఐఎంఏ, అంకం ఆస్పత్రి డాక్టర్లు

ఖలీల్‌వాడి : ఐఎంఏ, అంకం ఆస్పత్రి, సీపీ నిజామాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో 29వ తేదీ 21 కి.మీ పరుగు పందెం నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ ప్రతినిధులు సోమవారం పేర్కొన్నారు. సీపీని సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు నీలి రాంచందర్, జలగం తిరుపతిరావు మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన ఆదివారం ఉదయం 6.30 గంటలకు పాలిటెక్నిక్ మైదానం నుంచి మామిడిపల్లి రైల్వేగేట్(ఆర్మూర్ రోడ్) వరకు వెళ్లి తిరిగి పాలిటెక్నిక్ గ్రౌండ్ వరకు మొత్తం 21 కి.మీ పరుగు ఉంటుందన్నారు. వైద్యులే కాకుండా అన్ని వర్గాల వ్యక్తులు, యువత వృద్ధులు, 10 కిమీ పరుగు అంతకంటే ఎక్కువ పరిగెత్తిన అనుభవం ఉన్న వాళ్లు ఈ 21 కి.మీ పరుగులో పాల్గొనవచ్చన్నారు. 29న ఉదయం 6 గంటలకు పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో రిపోర్ట్ చేయాలన్నారు. పరుగులో మొదటి విజేతకు రూ. 10వేలు, వరుసగా రూ. 7వేలు, 5వేలు, రూ.3వేలు, రూ. 1500 ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సీపీ నాగరాజు మాట్లాడుతూ ఆరోజు ట్రాఫిక్ మళ్లిస్తామన్నారు.

కేసీఆర్ పాలనలో వైద్య వ్యవస్థ నిర్వీర్యం



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

ఇందల్వాయి: కేసీఆర్ పాలనలో తెలంగాణాలో వైద్య వ్యవస్థను నిర్వీర్యమైందని కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతి రెడ్డి విమర్శించారు. ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించి వైద్య సిబ్బందితో మాట్లాడి కంటి వెలుగు ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో పూర్తి స్థాయి వైద్య సిబ్బంది, సౌకర్యాలు లేకపోవడం, ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి సాక్ష్యమన్నారు. దళిత బంధు పథకంలో పెద్దమొత్తంలో అవినీతి జరుగుతున్నా పట్టించుకోవడం లేదని, అర్హులను కాదని ఎమ్మెల్యే అనుచరులకు దళిత బంధు యూనిట్లు ఇస్తున్నారని అందులో కూడా లబ్ధిదారుల నుంచి రూ.లక్షల్లో కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఇందల్వాయి గ్రామంలో మరణించిన చెవుల మల్లయ్య కుటుంబ సభ్యులను భూపతిరెడ్డి పరామర్శించారు.

సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా జట్టుకు తృతీయ స్థానం



పతకాలతో జిల్లా క్రీడాకారులు

నిజామాబాద్‌నాగారం/డిచ్‌పల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈనెల 21 నుంచి 23 వరకు జరిగిన 9వ సీనియర్ రాష్ట్ర సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా బాలుర జట్టు మూడవ స్థానంలో నిలిచింది. భూపాలపల్లి జిల్లా డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి సునీత, రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఖానాపురం శోభన్ బాబు చేతుల మీదుగా కాంస్య పతకాలు అందుకున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో బెస్ట్ ఆల్ రౌండర్‌గా సంతోష్(మిట్టపల్లి) క్రీడాకారుడు ప్రత్యేక బహుమతి అందుకున్నాడు. జిల్లా జట్టుకు కోచ్ మేనేజర్లుగా గంగా మోహన్, నరేష్, అనిల్ వ్యవహరించారు.

పసుపు బోర్డు ఏర్పాటులో అర్వింద్ విఫలం



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

ఖలీల్‌వాడి: ఎంపీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డును ఏర్పాటు చేయటంలో విఫలమయ్యారని, కేంద్రం ద్వారా రైతులకు రూ.15 వేలు చెల్లించేలా హామీ ఇవ్వాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పసుపు పంటకు రూ.15 వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షాలకు పసుపు దిగుబడి తగ్గిపోయిందన్నారు. పసుపుకు ధర కేవలం క్వింటాలుకు రూ.5 వేల నుంచి రూ. 5500 వరకు ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పెద్ది వెంకట్ రాములు, పల్లపు వెంకటేష్, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు భక్త మార్కండేయ జయంతి

నిజామాబాద్ సిటీ: నగరంలోని కోటగల్లి భక్త మార్కండేయ మందిరంలో మంగళవారం మార్కండేయ జయంతి మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పట్టణ పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. సాయంత్రం 6.30 గంటలకు మార్కండేయ మందిరం నుంచి శోభయాత్ర జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,050	వెండి (కిలో)	71,000
22 క్యారెట్స్	53,511		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	40
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	30	50
బీర్నీసుకాయ	25	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	35	50	గోబిగడ్డ	10	20
వంకాయ	40	60	గోబిపువ్వు	20	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	40	60			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సిడ్	220
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– వీరసింహారెడ్డి– 1.20,4.25,7.30 10.40

స్క్రీన్–2–వారసుడు– 1.10,7.30,10.40

స్క్రీన్–3– వాల్తేరు వీరయ్య –10.30,1.30 4.30,7.30,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1–వాల్తేరు వీరయ్య –12.30,3.10 7.30,10.50

స్క్రీన్–2–వాల్తేరు వీరయ్య–11.10,9.30
వారసుడు–2.30,6.00

స్క్రీన్–3–వారసుడు–11.40
వీరసింహారెడ్డి –3.10,6.40,10.10

స్క్రీన్–4– వీరసింహారెడ్డి –11.10
పుష్ ఇన్‌బో(ఇంగ్లీష్) 2డీ–2.40,8.25
వాల్తేరు వీరయ్య–5.05
వారసుడు –10.50

దేవి	వీరసింహారెడ్డి
నటరాజ్	ధమాకా
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	50–50 (హిందీ)
విజయ్	వారసుడు